

# మనం

తూర్పు పశ్చిమ, జిల్లాలు

బుధవారం 23-07- 2025

4 పేజీలు



# పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహ ఏర్పాటు పట్ల ఆర్యవైశ్య సంఘం హర్షం...

## మంత్రి రామానాయుడు ని కలిసి కృతజ్ఞతలు తెలిపిన ప్రతినిధులు

**పాలకొల్లు, జూలై 22,మనం ప్రతినిధి** : అమరావతిలో ఆర్యవైశ్య ముద్దుబిడ్డ అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహం ఏర్పాటుకు మరియు స్మృతి వనం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వము 6. 5 ఎకరాలు కేటాయించి జి వో ఇచ్చిన సందర్భంగా పాలకొల్లు శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం హర్షం తెలిపింది. ఈ సందర్భంగా పాలకొల్లులో రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ను సంఘ ప్రతినిధులు కలిసి సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆర్య వైశ్యల కులదైవం శ్రీ వాసవి మాత ఆత్మర్పణ దినోత్సవం రాష్ట్ర ప్రభుత్వం అధికారంగా గుర్తించి ప్రభుత్వం తరుపున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించడం పట్ల మరియు పొట్టి శ్రీరాములు గారి జయంతి ని రాష్ట్ర ప్రభుత్వం అధికారక కార్యక్రమం గా ప్రకటించి రాష్ట్ర ప్రభుత్వం ఒక పెద్ద పండుగగా రాష్ట్రం అంతా నిర్వహించి ఆర్య వైశ్యులు పట్ల రాష్ట్ర ప్రభుత్వం కు వున్న చిత్తశుద్ధి తెలియజేసినందుకు మంత్రివర్యులు కు కృత్ణతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, మున్సిపల్ శాఖ మంత్రివర్యులు నారాయణ లకు ధన్యవాదములు తెలపడమైనది ఈ కార్యక్రమం లో ఆర్య వైశ్య సంఘ అధ్యక్షులు రేపాక ప్రవీణ్ భాను, ప్రధాన కార్యదర్శి సనిశెట్టి లీలా భవన్నారాయణ, గౌరవ సలహాదారు భోగవిల్లి నాగ భూషణం, ఆంధ్రప్రదేశ్ మహా సభ ఉపాధ్యక్షులు మాటూరి నరసింహామూర్తి, సంఘ ఉపాధ్యక్షురాలు శ్రీఖకొల్లు మైథిలి, ఉపాధ్యక్షులు గమిని శ్రీను, జవ్వాజి రాజ, పల్లంపాటి నాగేశ్వరావు, ఖండవిల్లి రఘు, బచ్చు వెలుగొండయ్య, బోడా కనకరాజు, రేపాక మహేష్, అన్నం జగదీష్, ఇమ్మిడి శ్రీనివాస్, శ్రీఘాకొలపు నరసింహారావు, తదితరులు ఆర్య వైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.



## వాడపల్లిలో భక్తుల సౌకర్యార్థం పలు ఏర్పాట్లు

### దర్శనం అనంతరం బయటకు వెళ్లే మార్గంలో ఎస్కలేటర్ యంత్రం ఏర్పాటుకు సన్నాహాలు.



**ఆత్రేయపురం జూలై 22 మనం న్యూస్.** కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రతి శనివారం భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పలు అభివృద్ధి పనులు చేపడుతున్నారు. భక్తుల రద్దీ అనుగుణంగా సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రమంలో భాగంగా ఆలయంలో భక్తులు స్వామివారిని దర్శించుకున్న అనంతరం బయటకు వెళ్లే మార్గంలో ఎస్కలేటర్ యంత్రం ఏర్పాటును మంగళవారం ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు పర్యవేక్షించారు.

## మావుళ్ళమ్మ అమ్మవారికి రూ. లక్ష, 8గ్రా బంగారం బహుకరణ



**భీమవరం, జూలై 22,మనం బ్యూరో :** పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం పట్టణం లో వేయించేసి ఉన్న శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారికి పట్టణానికి చెందిన బి హెచ్ సాయి సహస్ర లక్ష రూపాయలు శాశ్వత నిత్యాన్నదానం కు మరియు అమ్మవారి స్వర్ణ వస్త్ర నిధికి 8 గ్రాముల బంగారం విరాళంగా అందచేసినారు వీరికి ఆలయ ప్రధాన అర్చకులు మద్దిరాల మల్లికార్జున పూజలు ఆశీర్వచనం నిర్వహించినారు.ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ శేషవస్త్రం ఫోటో ప్రసాదాలు అందచేసినారు.

## దళిత వాడల అభివృద్ధి పట్ల ప్రభుత్వం వివక్షకు

# గురి చేస్తే తగు మూల్యం చెల్లించుకోవాల్సిందే

దళితుల హెచ్చరిక.







**ఆచంట జులై 22 మనం న్యూస్.** ఎన్నో దశాబ్దాల కాలంగా దళిత వాడల అభివృద్ధి చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివక్ష చూపాయని దళితవాడల అభివృద్ధి పట్ల ప్రస్తుత టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం అయినా దళిత వాడల అభివృద్ధి పట్ల వివక్ష చూపకుండా దృష్టి సారించాలని టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వానికి దళితులు విజ్ఞప్తి చేశారు ఎన్నో దశాబ్దాలుగా ఏ ప్రభుత్వం అధికారం చేపట్టిన దళిత ప్రజల నివసించే ప్రాంతాలను అభివృద్ధి చేయకుండా ఇతరుల జనావాసాల చెంత గత ప్రభుత్వాలు అభివృద్ధి చేశాయని దళిత వాడల అభివృద్ధి గత ప్రభుత్వాలు గాలికి వదిలేసారని ఆవేదన వ్యక్తం చేశారు దళిత వాడలలో డ్రైనేజీ వ్యవస్థ రోడ్లు అద్వానంగా ఉండడం వల్ల ఎలాంటి మౌలిక సదుపాయాలు లేక అనారోగ్యాల బారిన పడి ఎలాంటి మౌలిక సదుపాయాలు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని దళితవాడల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు నిధుల కేటాయింపులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళిత ప్రాంతాల అభివృద్ధికి కేటాయించిన నిధులు కోత విధిస్తున్నారని దళిత గ్రామీణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు దళిత వాడల అభివృద్ధికి ఖర్చు చేయాల్సిన నిధులను ఇతర ప్రాంతాలకు ఇతర రంగాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మళ్ళిస్తున్నాయని దళితులు దుయ్యబట్టారు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 ప్రకారం కులం మతం లింగ ప్రాంత పేరుతో ఎవరి పట్ల వివక్ష చూపరాదని లిఖితపూర్వకంగా ఉందని రాజకీయ పరిశీలకులు ప్రపంచ మేధావులు ప్రకటనల రూపంలో గుర్తు చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళిత వాడల అభివృద్ధి పట్ల వివక్ష చూపుతున్నాయని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు దళిత పేటల పట్ల టిడిపి జనసేన బిజెపి ప్రభుత్వ ప్రజాప్రతినిధులు అభివృద్ధికి తోడ్పడాలని కూటమి ప్రభుత్వానికి దళితులు విజ్ఞప్తి చేస్తున్నారు ఇదిలా ఉండగా దళిత గ్రామీణ ప్రాంతాల రోడ్ల అభివృద్ధి ఎన్నో దశాబ్దాల కాలంగా ఏ ప్రభుత్వ హయాంలోనూ నోచుకోలేదని గ్రామీణ ప్రాంత బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పేరుకు మాత్రమే ఆచంట నియోజకవర్గం ఆచంట మండల పరిధిలో రోడ్ల ఇరుపక్కల తడి చెత్త పొడి చెత్త దానికి తోడు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా తరలించిన ఇసుక మేటలు మరియు నల్ల మట్టి తరలించడం వల్ల ప్రధాన రహదారులే కాకుండా గ్రామీణ ప్రాంత రోడ్లు అస్తవ్యస్తం అయ్యాయని ఆ రోడ్ల వెంబడి వెళ్లే ప్రయాణికులు ఏ సమయంలో రోడ్డు ప్రమాదం సంభవిస్తుందోనని భయభ్రాంతులకు గరిచేస్తున్న గురవుతున్నారు ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో పంట పొలాలకు నీటి కొరత తదితర సమస్యలు ప్రత్యక్షంగా కనపడుతున్న కూటమి సమస్యలు తిష్ట వేసిన రహదారుల వెంబడి కార్లలో కూటమి ప్రజాప్రతినిధులు వెళుతున్నారు వస్తున్నారే తప్ప సమస్యలపై దృష్టి సారించడం లేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ సమస్యలను కూటమి ప్రభుత్వం పరిష్కరించకపోతే రాజకీయ భవిష్యత్తు కోల్పోతారని ఆ ప్రాంత ప్రజలు అంటున్నారు

# వీధి వ్యాపారుల జీవనోపాధికి నష్టం వాటిల్లకుండా చర్యలు

- నగర పరిధిలో 68 గ్రీన్, 17 యాంబర్, 63 రెడ్ జోన్లను గుర్తింపు
- టౌన్ వెండింగ్ కమిటీ సమావేశంలో అడిషనల్ కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్




**రాజమహేంద్రవరం, జూలై 22, మనం న్యూస్ :** నగరంలో వీధి వ్యాపారులకు అన్యాయం జరగకుండా వీధులను జోన్లు వారీగా విభజించినట్లు అడిషనల్ కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్ తెలిపారు. మంగళవారం మునిసిపల్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో టౌన్ వెండింగ్ కమిటీతో సమావేశం నిర్వహించారు. తొలి టౌన్ వెండింగ్ కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని అనుసరిస్తూ వీధి వ్యాపారస్తుల చట్టం ప్రకారం పట్టణ ప్రణాళిక సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించి రెడ్ జోన్, యాంబర్ జోన్, గ్రీన్ జోన్లను గుర్తించినట్లు చెప్పారు. నగర పరిధిలోగల వీధులన్నీ జోన్లు వారీగా విభజించి నివేదికను సిద్ధం చేసుకున్నట్లు వివరించారు. విద్యా సంస్థలు, వైద్యశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, జంక్షన్ లు, ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాలను రెడ్ జోన్లుగా ప్రకటించినట్లు తెలిపారు. నిర్దేశిత సమయాలు, నిర్దేశిత రోజులలో వ్యాపారాలు చేసుకునే ప్రాంతాలను యాంబర్ జోన్లుగా మిగతా ప్రాంతాలను గ్రీన్ జోన్లుగా ప్రకటించటం జరిగిందన్నారు. మొత్తంగా నగర పరిధిలో 68 గ్రీన్, 17 యాంబర్, 63 రెడ్ జోన్లను గుర్తించినట్లు వెల్లడించారు. వీటిలో ఏమైనా సందేహాలు ఉంటే తెలియజేయాలని కమిటీ సభ్యులకు సూచించారు. ముఖ్యంగా పుష్కర్ ఘాట్ సర్కిల్ ను పూర్తిగా రెడ్ జోన్ గా ప్రకటించగా.. కోటగుమ్మం శివుని విగ్రహం నుంచి పుష్కర్ ఘాట్ సర్కిల్ చివరి వరకు యాంబర్ జోన్ గా గుర్తించినట్లు తెలిపారు. అలాగే నగరంలో గతంలో 16 వేల మంది వీధి వ్యాపారులు ఉండేవారని, కానీ తాజాగా నిర్వహించిన సర్వేలో 1,500 మంది కొత్త వీధి వ్యాపారులను గుర్తించినట్లు అడిషనల్ కమిషనర్ తెలిపారు. పెరిగిన వీధి వ్యాపారుల దృష్ట్యా గ్రీన్ జోన్ల సంఖ్యను కూడా గతంలో కంటే పెంచుకున్నట్లు అడిషనల్ కమిషనర్ పేర్కొన్నారు. వీధి వ్యాపారుల జీవనోపాధికి ఎటువంటి నష్టం వాటిల్లకుండా, ఒక స్పష్టమైన మరియు యోచనాత్మక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. సమీక్షలో అసిస్టెంట్ సిటీ ప్లానర్లు బి. నాగలక్ష్మి, వి.కొండలరావు, ట్రాఫిక్ ఎస్సై అడపా శివాజీ, సీఎంఎం రామలక్ష్మి, ఫుడ్ లైసెన్స్ ఇన్స్ పెక్టర్ రూకయ్య, టౌన్ వెండింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# దశాబ్దకాలమైనా సౌకర్యాల కల్పన శూన్యం




- రెరా దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదు -
- హామీ మేరకు సౌకర్యాలు కల్పించాలి
- బ్రిడ్జ్ కౌంటి ఓనర్స్ వెల్ఫేర్ అసోటియేషన్ విజ్ఞప్తి

**రాజమహేంద్రవరం, జూలై 22, మనం న్యూస్ :** రాజానగరం మండలం చక్రద్వారభంధం పరిధిలో గైట్ సమీపంలో మినీ అమెరికా పేరుతో కట్టిన టౌన్ షిప్ లో హామీ మేరకు సౌకర్యాలను వెంటనే కల్పించాలని బ్రిడ్జ్ కౌంటి ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. దశాబ్ద కాలం అయినా సరే, కనీస సౌకర్యాలు కల్పించలేదని పేర్కొంది. స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు సిఎస్ మహాదేవ్, సెక్రటరీ సిహెచ్ ఏసుదాసు, ట్రెజరర్ రామకృష్ణ, శ్యాం ప్రసాద్, తదితరులు మాట్లాడుతూ తమ అవస్థలను వివరించారు. 2010లోనే ఇక్కడ విల్లాస్, అపార్ట్ మెంట్స్ నిర్మించి, అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీతో కొందరు ల్యాండ్ ఓనర్స్, డవలపర్స్ కల్పి యిచ్చిన ప్రకటన చూసి, పదవీ విరమణ చేసాక విశ్రాంత జీవనం ప్రశాంతంగా గడపాలన్న ఉద్దేశ్యంతో తాము ముందుకు వచ్చామని చెప్పారు. రెండేళ్లలోనే నిర్మాణాలు పూర్తిచేసి, సౌకర్యాలు కల్పించి అప్పగించాల్సి ఉండగా, ఐదేళ్లు దాటిపోయినా సరే అవ్వకపోవడంతో ఓపిక పట్టామని, బిల్డర్తో పోరాటం చేసి, చివరకు ఓనర్స్ వెల్ఫేర్ అసోటియేషన్ ఏర్పాటుచేసి, రిజిస్టర్డ్ నెంబర్ 50/2019 పేరిట రిజిస్టర్డ్ చేశామని వివరించారు. వాస్తవానికి అసోసియేషన్ ఏర్పాటు అనేది బిల్డర్ చేయాల్సి ఉన్నప్పటికీ చేయకపోవడంతో తామే ఏర్పాటుచేసుకున్నామని తెలిపారు. తమకు కావాల్సిన రీతిలో బిల్డర్తో చెప్పి చేయించుకోవాలన్న ఉద్దేశ్యంతో అసోసియేషన్ ఏర్పడిందన్నారు. లే అవుట్లు పూర్తి చేసి నిర్మాణాలు మొదలు పెట్టడంతో అయితే చెప్పిన ప్రకారం కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదని వారు ఆవేదన చెందారు. రెరా దృష్టికి తీసుకెళ్లామని, అయితే ఏదో మొక్కుబడిగా విజిట్ చేసేసి ఏ రకమైన చర్యలు తీసుకోలేదని వాపోయారు. 24గంటలూ నీటి సరఫరా ఉంటుందని చెప్పినప్పటికీ ఇప్పటికీ అక్కడ అపార్ట్ మెంట్స్కి లేదని, మరమత్తులు పేరుతో నీటి సరఫరా ఆగిపోతుందని, వీధి లైట్లు సక్రమంగా వెలగడం లేదని తెలిపారు. అటవీ భూమికి అనుకుని ఉండడంతో సోలార్ ఫెన్సింగ్ పాడైపోయిందని పాములు, కోతులు, కుక్కలతో నానా ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. లిఫ్టు సరిగ్గా పనిచేయవని, చిల్డ్రన్స్ పార్క్ లేదని వారు పేర్కొన్నారు. వీటన్నింటి పై తక్షణమే చర్యలు తీసుకోవడంతో పాటు క్లబ్ హౌస్, సూపర్ మార్కెట్, మెడికల్ సౌకర్యం వంటి సౌకర్యాలను కల్పించాలని కోరారు. వాడకం నీరు శుద్ధి చేసే ప్లాంట్ (ఎస్టీపీ ప్లాంట్) కూడా లేదన్నారు. జాతీయ రహదారికి చేరుకోవాలంటే లోపల నుంచి ఒక వాహనం ఉండాలని, హామీల్లో మొదట ఇది కూడా ఉందని అయితే దాన్ని కూడా పట్టించుకోవడం లేదని అన్నారు. ఎవరు పడితే వాళ్ళు లోపలకు రావడం వలన ఆడవాళ్లకు రక్షణ కూడా కరువైందన్నారు. అసలు నిర్వాహకులు కనిపించరని, నలుగురు సిబ్బంది మాత్రం ఉంటారని, సెక్యూరిటీ గార్డులు ఉన్నా సరే, సరైన నిర్వహణ లేకపోవడంతో దొంగతనాలు జరుగుతున్నాయని, వారు ఆవేదన చెందారు. ఇప్పుడు అక్కడ బ్యాంకులు కూడా రుణాలు ఇవ్వడం లేదన్నారు. రెరా వాళ్ళు తలచుకుంటే తమకు న్యాయం జరుగుతుందని, ఇప్పటికైనా తమకు న్యాయం చేయాలని కోరుతున్నామని వారు పేర్కొంటూ, కోర్టుకి వెళ్లి పోరాడే ఓపిక లేదని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. సరోజ, వెంకట్రావు, తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# చిన జగ్గంపేటలో చెరువుల ఆక్రమణల పై అధికారుల సర్వే

ఆక్రమణలు గుర్తింపు





**గొల్లప్రోలుజూలై22మనం న్యూస్:** గొల్లప్రోలు మండలం చిన్న జగ్గంపేటలో గ్రామ పంచాయతీకి చెందిన పలు చెరువులు ఆక్రమణలకు గురయ్యాయని వచ్చిన ఫిర్యాదుల మేరకు మంగళవారం అధికారులు సర్వే నిర్వహించారు. స్థానిక టిడిపి నాయకులు ఫిర్యాదు మేరకు చిన్న జగ్గంపేట గ్రామానికి చేరుకున్న రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు బురావారి చెరువు, వెంకటరాజు చెరువులలో సర్వే నిర్వహించి ఆక్రమణలను గుర్తించారు. ఈ చెరువుల గర్భంలో భూములు రికార్డులు మార్పు చేసి అమ్మకాల సైతం జరిగినట్లు స్థానికులు తెలిపారు. రెండు చెరువులకు సంబంధించి సర్వే పూర్తి కావడంతో చాలావరకు చెరువుల గర్భాన్ని కబ్జా చేసినట్లు నిర్ధారణ కావడంతో తదుపరి చర్యలు తీసుకునేందుకు అధికారులు సన్నద్ధమైనట్లు తెలుస్తోంది. గడచిన కొంతకాలంగా గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు ప్రభుత్వ చేరువులు ఆక్రమించుకొని సాగు చేసుకోవడంతో పాటు భవనాలు కూడా నిర్మించినట్లు తెలిపారు. కాగా ఒకటి రెండు చెరువులు కాకుండా గ్రామంలో మొత్తం కబ్జాకు గురైన చెరువులను సర్వే చేసి ఆక్రమణలు తొలగించాలంటూ సర్పంచ్ వీరలక్ష్మి అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో గొల్లప్రోలు తహసిల్దార్ గోపాలకృష్ణ, ఇరిగేషన్ డిఈఈ సంతోష్ కుమార్, ఏఈఈ పద్మజ సర్వే సిబ్బంది పాల్గొన్నారు. సర్వే సందర్భంగా ఎటువంటి ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకోకుండా గొల్లప్రోలు ఎస్సై రామకృష్ణ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

## బండారు చొరవతో కొన్ని


# ఆలయాలకు ఆర్థిక సహాయం

ధూప దీప నైవేద్య పథకం కింద పలు ఆలయాలకు ఆర్థిక సహాయం మంజూరు.



**కొత్తపేట జూలై 22 మనం న్యూస్:** ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కృషితో నియోజకవర్గ పరిధిలోని పలు దేవాలయాలకు దేవాదాయ శాఖ ధూపదీప నైవేద్య పథకం క్రింద ఆర్థిక సహాయం మంజూరు అయ్యింది. తక్కువ ఆదాయంతో నడుస్తున్న ఆలయాల్లో ప్రతిరోజూ ధూపదీప నైవేద్య కార్యక్రమాలు నిర్విరామంగా కొనసాగిస్తూ, అక్కడ సేవలు నిర్వహిస్తున్న అర్చకులకు ఆర్థిక స్వావలంబన కల్పించేందుకు ధూపదీప నైవేద్య పథకం క్రింద నెలకు రూ. 10,000/- (పదివేల రూపాయలు) చొప్పున మంజూరు చేస్తారు. ఈ పథకం కింద ఎమ్మెల్యే కృషితో కొత్తపేట మండలంలో ఆరు ఆలయాలకు నిధులు మంజూరయ్యాయి. వాడపాలెం శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం, కమ్మిరెడ్డిపాలెం శ్రీ తాళ్ళమ్మ అమ్మవారి ఆలయం, కమ్మిరెడ్డిపాలెం శ్రీ రమా సత్యనారాయణ స్వామి వారి ఆలయం, వానపల్లి శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వారి ఆలయం, వానపల్లి శ్రీ బాల బాలాజీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం, కొప్పిశెట్టివారిపాలెం బంగారమ్మ అమ్మవారి ఆలయాలకు ఈ దఫా నిధులు మంజూరు చేసినట్లు, మిగిలిన ఆలయాలకు మరో విడతలో ఆర్థిక సహాయం మంజూరు చేయనున్నట్లు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకి రాసిన లేఖలో తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దేవాదాయ శాఖ మంత్రి అనం రామ నారాయణరెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు.

## సామ్‌సంగ్ గెలాక్సీ వాచ్ 8 సిరీస్ ప్రీ-ఆర్డర్లు ప్రారంభం



**గాంధీనగర్ జులై 22 మనం న్యూస్:** భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, గెలాక్సీ వాచ్ 8, గెలాక్సీ వాచ్ 8 క్లాసిక్‌లను విడుదల చేసింది. ఇది మొత్తం గెలాక్సీ వాచ్ శ్రేణిలో ఒక ప్రతిష్టాత్మక డిజైన్ గుర్తింపును కలిగివుంది. గెలాక్సీ వాచ్ అల్ట్రా యొక్క కుషన్ డిజైన్ ఆధారంగా నిర్మితమైన, ఈ సిరీస్ ఇప్పటివరకు అత్యంత సన్నని గెలాక్సీ వాచ్ ని కలిగి ఉంది. ఈ వాచ్ ల ఆవిష్కరణలో భాగంగా, సామ్‌సంగ్ ఆకర్షణీయమైన పరిచయ ధరలు, ప్రత్యేకమైన ప్రీ-ఆర్డర్ ప్రయోజనాలను అందిస్తోంది. ఈ నెల 9 నుంచి 24వ తేదీ మధ్య గెలాక్సీ వాచ్ 8 సిరీస్‌ను ప్రీ-బుకింగ్ చేసుకునే వినియోగదారులు కొత్త గెలాక్సీ ఎస్, జెడ్ సిరీస్ కస్టమర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన మల్టీ బ్యాంక్ క్యాష్‌బ్యాక్ లేదా రూ. 12,000 వరకు అప్‌గ్రేడ్ బోనస్‌లు లేదా రూ. 15,000 వరకు మల్టీ-బై ఆఫర్‌లతో సహా అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు. అదనంగా, ప్రముఖ బ్యాంకులు, ఎన్బిఎఫ్సిలలో 18 నెలల వరకు నో-కాస్ట్ ఈఎంఐ అవకాశాలను కస్టమర్‌లు ఆస్వాదించవచ్చు.

## చుపా చుప్స్ కొత్త టీవీసీ ‘సంఝ్ కే బాహర్’




**గుంటూరు జూలై 22 మనం న్యూస్:** పర్ఫెట్టి వాన్ మెల్లీకి చెందిన కన్ఫెక్షనరి బ్రాండ్లలో ఒకటి చుపా చుప్స్, సరికొత్త కాంపైన్ ను విడుదల చేసింది. తీపి, పులుపుల కలయిక సాధారణ జీవితాన్ని ఏ విధంగా పూర్తిగా వినోదంగా మార్చగలదు అని ఆలోచనతో ఈ పునరుత్తేజం కలిగించే కొత్త టీవీసీ రూపొందించబడింది. కొంతమంది స్నేహితుల సమూహం క్యారమ్స్ ఆడుతున్న సాధారణ సెట్టింగ్ లో టీవీసీ ప్రారంభమైంది. అయితే వారు చుపా చుప్స్ బెల్ట్స్ ను కొరకడం ప్రారంభించిన క్షణమే, ఈ ప్రసిద్ధి చెందిన ఆట ఊహించలేనంత ఉల్లాసకరంగా మారిపోయింది. ఇదంతా కాంపైన్ యొక్క ప్రధానమైన ఆలోచన “సమఝ్ కే బాహర్ హై, జైసే చుపా చుప్స్ స్వీట్ హై యా సోర్ హైని చూపించే క్షణంగా మారిపోయింది. కాంపైన్ గురించి పర్ఫెట్టి వాన్ మిల్లే ఇండియా మార్కెటింగ్ డైరెక్టర్ గుంజన్ ఖేతన్ మాట్లాడుతూ, ఒగ్లీవి ద్వారా ఈ కాంపైన్ భావన రూపొందించబడిందని తెలిపారు.

## రికార్డు స్థాయిలో గెలాక్సీ

# జెడ్ ఫోల్డ్ 7, జెడ్ ఫ్లిప్ 7 ప్రీ-ఆర్డర్లు




**గాంధీనగర్ జులై 22 మనం న్యూస్:** భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, తాము ఇటీవల విడుదల చేసిన గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 7, గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 7, గెలాక్సీ జెడ్ ఫ్లిప్7 ఎఫ్ఈ స్మార్ట్‌ఫోన్‌లు రికార్డు స్థాయిలో ప్రీ-ఆర్డర్‌లను అందుకున్నాయని వెల్లడించింది. బ్రాండ్ ఏడవ తరం ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లకు వినియోగదారుల నుంచి అపూర్వ స్పందన, ఆసక్తిని ఇది సూచిస్తుంది. గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 7, గెలాక్సీ జెడ్ ఫ్లిప్7, గెలాక్సీ జెడ్ ఫ్లిప్7 ఎఫ్ఈలు మొదటి 48 గంటల్లో 2,10,000 ప్రీ-ఆర్డర్‌లను పొంది, మునుపటి రికార్డులను బద్దలుకొట్టాయి. ఈ సంవత్సరం ప్రారంభంలో గెలాక్సీ ఎస్25 సిరీస్ కోసం అందుకున్న ప్రీ-ఆర్డర్‌లకు దాదాపు సరి సమానంగా ఆర్డర్లను అందుకున్నాయి. కొత్త వన్ యుఐ 8, ఆండ్రాయిడ్ 16తో శక్తివంతమైన ఈ కొత్త పరికరాలు నిజమైన మల్టీమోడల్ ఏఐ అనుభవాలను అందిస్తాయని సామ్‌సంగ్ సౌత్‌వెస్ట్ ఆసియా అధ్యక్షుడు, సీఈఓ జెబి పార్క్ అన్నారు.

## ఘనంగా చొప్పెల్ల పిఎసిఎస్

# పాలకవర్గం ప్రమాణ స్వీకారం

ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన బండారు శ్రీనివాస్.





**ఆలమూరు జూలై 22 మనం న్యూస్:** ఆలమూరు మండలం చొప్పెల్ల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం మంగళవారం కోలాహలంగా జరిగింది. త్రిసభ్య కమిటీ చైర్మన్గా నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, సభ్యులుగా నాగిరెడ్డి స్వామి, పంపన సురేష్ లు బాధ్యతలు స్వీకరించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ మాట్లాడుతూ సహకార సంఘంలోని రైతులకు ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని రకాల రాయితీలను సక్రమంగా చేరేటట్లుగా చేయడంతో పాటు సకాలంలో రుణాలు అందించే విధంగా త్రిసభ్య కమిటీ కృషి చేయాలని ఆయన సూచించారు. రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం భావించి త్రిసభ్య కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రభుత్వ లక్ష్యం మేరకు కమిటీ సభ్యులు పనిచేయాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, సూరపరెడ్డి సత్య, నాగిరెడ్డి వెంకటరత్నం, మెర్ల గోపాలస్వామి, తమ్మన భాస్కరరావు, గారపాటి శ్రీనివాస్ చౌదరి, అయినవిల్లి సత్తిబాబు, పాలూరి సత్యానందం, సలాది జయప్రకాశ్ నారాయణ, కొత్తపల్లి నగేష్, అడబాల వీర్రాజు, జాంప్రోలు నాగేశ్వరరావు, గంగేటి బాపనయ్య, కొత్తపెల్లి రాంబాబు, ఉంగ్రాజపు వెంకన్న , సుంకర శ్రీరామ, పాలూరి అర్జున పాల్గొని నూతన పాలకవర్గానికి అభినందనలు తెలియజేశారు. కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు వీర మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# ఈతకోట గ్రామంలో కాపు కళ్యాణ మండపం నిర్మాణం కోరుతూ వినతి

ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు వినతిపత్రాన్ని అందజేసిన గ్రామ యువత, పెద్దలు.





**రావులపాలెం జూలై 22 మనం న్యూస్:** కాపు కళ్యాణ మండపం నిర్మాణం కోసం కృషి చేయాలిని కోరుతూ ఎమ్మెల్యే బండారుకు వినతిపత్రంను అందజేసిన కాపు యువత అధ్యక్షులు గంధ్రోతు. మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా కలగా మిగిలిపోతున్న కాపు కళ్యాణ మండపం కోసం స్థలాన్ని కేటాయించి కళ్యాణ మండపం నిర్మాణానికి కృషి చేయాలని కోరుతూ మంగళవారం ఈతకోట గ్రామానికి విచ్చేసిన ఎన్డియే కూటమి కొత్తపేట నియోజకవర్గం శాసనసభ్యులు బండారు సత్యానందంరావును కలిసి కాపు యువత అధ్యక్షులు గంధ్రోతు దుర్గాసురేష్ ఆధ్వర్యంలో స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కాపు పెద్దలు నాయకులు వినతపత్రాన్ని అందజేశారు. గ్రామ టీడీపీ అధ్యక్షులు మిరియాలు రాము, మాజీ ఎంపీటిసి సభ్యులు గంధ్రోతు రాజు, కాపు నాయకులతో కలిసి పాల్గొని వినతపత్రాన్ని అందజేశారు. సామాజికవర్గం పరంగా సుమారు 2500 మంది కాపులు ఉన్నారని, వీరిలో అధిక సంఖ్యలో పేద కాపులు ఉన్నారని వారి పిల్లల పెళ్లిళ్లు పంక్షన్లు కార్యక్రమాలు చేసుకోవడానికి చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పేద కాపుల కోసం కళ్యాణ మండపం నిర్మించాలని ఎమ్మెల్యే సత్యానందంరావుకి వివరించారు.

మనం
మంగళవారం 22- 07 - 2025

## పాలకొల్లు ఏఎంసీ చైర్మన్ గా విజయభాస్కర్

ఆగస్టులో పాలకవర్గ ప్రమాణస్వీకారం ఏర్పాట్లు



**పాలకొల్లు, జూలై 22,మనం ప్రతినిధి:** పాలకొల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా పాలకొల్లు మండలం సగం చెరువు గ్రామంకు చెందిన కోడి విజయ భాస్కర్ నియమితులయ్యారు. గౌరవ అధ్యక్షులుగా స్థానిక ఎమ్మెల్యే, మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు వ్యవహరిస్తారు. వైస్ చైర్మన్ గా పోడూరు మండలానికి చెందిన దాసరి రత్నరాజు నియమితులయ్యారు. డైరెక్టర్లుగా బి ట్ట లక్ష్మీనారాయణ, గరికపాటి రాజేశ్వరి, గుబ్బల లక్ష్మి, జడ్డు లక్ష్మీ తులసి అమ్మాజీ, కలిదిండి రామచంద్రరాజు, కొక్కిరిమెట్ట అమ్మాజీ, కొండేటి లక్ష్మి, కొప్పిశెట్టి జ్వాల, రాయి శ్రీనివాసరావు, వాసా భ్రమరాంబ, నీలం లక్ష్మీనారాయణ మూర్తి, పారుపల్లి వీర వెంకట లక్ష్మీ కనకదుర్గ, సానబోయిన వెంకట శ్రీనివాసరావు, నియమితులు అయినట్లు తెలిసింది. ఆగస్టులో పాలకవర్గం ప్రమాణస్వీకారం: వచ్చేనెల అనగా ఆగస్టు నెలలో నూతన పాలకొల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేపట్టనునట్లు తెలిసింది.

## దత్తాశ్రమంలో డాక్టర్ కాగిత కృష్ణ చంద్ కు సత్కారం



**మండవల్లి, జులై 22, మనం ప్రతినిధి :** ఇటీవల కాలంలో ఒకేరోజు రికార్డు స్థాయిలో 18 మందికి యాంజియో గ్రాములు చేసి అందులో అవసరమైన 9 మందికి ఆపరేషన్ చేసి వారి ప్రాణాలను కాపాడిన ఘనత ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ కాగిత కృష్ణచంద్ కే దక్కిందని,అలాంటి వ్యక్తికి సత్కారం చేయడం మనందరి అదృష్టమని కైకలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు, దత్తాశ్రమం ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ గురజాడ ఉదయ్ శంకర్ ప్రశంసించారు. మంగళవారం మండవల్లి మండలం లోకుమూడి దత్తాశ్రమం నందు అబ్దుల్ కలాం అవార్డ్ గ్రహీత,ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ కాగిత కృష్ణచంద్ కి చిరు సత్కారం చేశారు. ముందుగా ఆయనకు శాలువా కప్పి పూలమాలవేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గురజాడ మాట్లాడుతూ వైద్యులు కృష్ణ చంద్ మన ఆంధ్రప్రదేశ్లోనే కాక తెలంగాణ, కర్ణాటక, తమిళ్నడు రాష్ట్రాల నుండి వచ్చిన క్రిటికల్ గుండె సంబంధిత పేషెంట్లకు సత్వర ఆపరేషన్లు చేశారన్నారు.ఇతర అభివృద్ధి చెందిన దేశాలైన అమెరికా, లండన్, సింగపూర్ మరియు బంగ్లాదేశ్ నుంచి వచ్చిన క్రిటికల్ గుండె సంబంధిత వ్యాధులైన గుండెలో రంధ్రం లాంటి అనేక ఇతర మొండి జబ్బులకు ట్రీట్మెంట్ ఇచ్చి మెరుగైన వైద్యం అందించారని డాక్టర్ కృష్ణచంద్ సేవలను కొనియాడారు.కార్యక్రమంలో రుద్రపాక రత్నారావు, బండి తులసిరావు, వేంద్ర నాగరాజు, బొల్లా శ్యామల రాజు గౌడ్, బొర్రా సత్యనారాయణ, బొక్కా వెంకటరావు, చిట్టి బొమ్మల కనకదుర్గ, దాసరి శ్రీను,సింహాద్రి కేదార్, వీరంకి సత్యనారాయణ,నాగబాబు,శివ, మామిడి శెట్టి నాగముని, గెద్దాడ సూర్య ప్రకాష్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## జారిపోతున్న గండిని పొడుస్తున్న ఇరిగేషన్ యంత్రాంగం

**గొల్లప్రోలు జూలై22 మనం న్యూస్.:** గొల్లప్రోలు పట్టణం పరిధి నక్కల కండి కలువ కొట్టు గండి పూడ్చేందుకు కూటమి ప్రభుత్వం 16 లక్షల 70000 ప్రభుత్వ నిధులను విడుదల చేసి గడచిన తొలకరిసాగులోపిఠాపురంశాసనస భ్యుడు రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కాంట్రాక్టర్ ఇరిగేషన్ అధికారులుతూతూమం త్రంగా పూచిన గండి మళ్లీ తొలకరి సాగు వచ్చేసరికి గండి పూర్తిగా శిధిలావస్థకు చేరుకుని అండలు అండలుగా జారిపోతున్న నేపథ్యంలో మనం తెలుగు జాతీయ దినపత్రిక జూలై 21న వెలువడిన కథనంతో కాకినాడజిల్లాకలెక్టర్ ఆదేశాలమేరకు 24గంటలుగడవకమునుపేపిఠాపురం ఇరిగేషన్ యంత్రాంగం హుటాహుటి నక్కలకండికాలువగట్టుగండి పటిష్ట కు మంగళవారంఇరిగేషన్ అధికారు లు పనులు ప్రారంభించడంపైగొల్లప్రో లు.మండలంసీతానగరం లక్ష్మీపురం మల్లవరం గొల్లప్రోలు ఏవి నగరం భూముల హైకోర్టురైతులుకాకినాడ జిల్లాకలెక్టర్ పిఠాపురంశాసనసభ్య డు పవన్ కళ్యాణ్ కి ఇరిగేషన్ ఏ ఈ డిలకు కృతజ్ఞతలు తెలుపుతూ పనులు వేగవంతం చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈగండి పూడుస్తున్న కారణంగా రైతులు తొలకరి సాగు ధైర్యంగా వరి సాగు నిర్వహిస్తామనిగొల్లప్రోలుమండలంలో అన్నదాతలుఆనందం వ్యక్తపుచ్చారు.

## అభివృద్ధి పనులకు అంచనాలు సిద్ధం చెయ్యాలి

– అభివృద్ధి పనులపై ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ పి ప్రశాంతి సమీక్ష



**రాజమహేంద్రవరం జులై 22, మనం న్యూస్ :** ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు అంచనాలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సీ) పి. ప్రశాంతి సూచించారు. మంగళవారం సాయంత్రం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి నగర పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల ప్రగతిపై డివిజన్ల వారీగా వివరాలను సమీక్షించారు. వివిధ దశలలో ఉన్న పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, నెల గట్టిదనాన్ని బట్టి సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. స్లమ్ ప్రాంతాల్లో పూర్తిగా సీసీ రహదారులే ఏర్పాటు చేయాలని సూచించారు. డ్రెయిన్ల నిర్మాణానికి సంబంధించిన టీడీఆర్ బాండ్లను దుర్వినియోగించే పరిస్థితి తలెత్తకూడదనీ స్పష్టం చేశారు. వర్షాకాలం నేపథ్యంలో వర్షపు నీరు రోడ్లపై నిలిచిపోకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా 17, 18, 19వ డివిజన్లలో మేజర్ డ్రెయిన్ నిర్మాణానికి క్షేత్రస్థాయిలో పరిశీలించి , అందుకు అనుగుణంగా అంచనాలు సిద్ధం చేయాలన్నారు. పుష్కర పనులలో భాగంగా చేపట్టిన రహదారులు వెడల్పు చేసే పనుల పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. నగరంలో నూతనంగా అభివృద్ధి చేసిన పార్కులను స్థానిక సొసైటీలు, అపార్ట్మెంట్ అసోసియేషన్లకు అప్పగించడం ద్వారా వాటి నిర్వహణ మరింత సులభతరం అవుతుందని పేర్కొన్నారు. అలాగే ఇప్పటికే శంకుస్థాపనలు చేసిన పనుల్లో జాప్యం లేకుండా చూడాలన్నారు. టెండర్లు పూర్తయిన పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ఈ సమీక్షలో సూపరింటెండింగ్ ఇంజినీర్ కోటేశ్వరరావు, ఈఈలు మాధవి, రీటా, మదర్సా అలీ తదితరులు పాల్గొన్నారు.

## శాకాంబరీగా దర్శనమిచ్చిన పైడి తల్లి అమ్మవారు

– భారీగా అన్న సమారాధన

– అన్నదాన సేవలో ఆలయ ప్రెసిడెంట్ రవికుమార్, సెక్రటరీ నందం స్వామి







**రాజమహేంద్రవరం, జులై 22, మనం న్యూస్ :** తుమ్మలోవలో కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ పైడితల్లి అమ్మవారికి ఆషాఢ పౌర్ణమి సందర్భంగా పైడితల్లి అమ్మవారు శాకాంబరీ అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రెసిడెంట్ రవి కుమార్, సెక్రెటరీ నందం స్వామి, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వివిధ రకాల కూరగాయలతో అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ సెక్రెటరీ నందం స్వామి మాట్లాడుతూ ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం అమ్మవారి ఉత్సవాలు నిర్వహిస్తామని దానిలో భాగంగానే మంగళవారం శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారు వివిధ రకాల కూరగాయలతో అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించి భక్తులకు శాకంబరీ అమ్మవారిగా దర్శనం కల్పించడం జరిగిందని ఆయన అన్నారు. పూజా కార్యక్రమం అనంతరం పసుపు కుంకుమ భక్తులకు అందజేశామన్నారు. అనంతరం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. సోమవారం యాళ్ళ సత్యనారాయణ స్వగృహం నుండి కుమారుడు యాళ్ళ రవి కుమార్, లలితా దేవీ దంపతులు చేతులు మీదుగా అమ్మవారి కి పసుపు, కుంకుమ, సారి సమర్పించారు. భక్తుల సహకారంతో వారంలో ఒకరోజు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యాళ్ళ కుటుంబ సభ్యులు, వెంకట్రావు, నాగేశ్వరరావు, రాధా కృష్ణ, మురళిధర్, కిరణ్ ,ప్రదీప్ సుకుమార్, మహిళలు, కమిటీ సభ్యులు తేజ, సంజీవ్, రాధా,నవీన్, అనూక్, ప్రసాద్, భరత్, తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీలను అభివృద్ధి పదంలో నడిపించాలి : ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు



**కాట్రేనికోన జులై 22 మనం న్యూస్ :** కొత్తగా ఎన్నికైన త్రీ సభ్య కమిటీలు వ్యవసాయ పరపతి సంఘాలను అభివృద్ధి పథంలో నడిపించి రైతులకు సేవలందించాలని ప్రభుత్వ విప్ స్థానిక శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు కోరారు. మంగళవారం కాట్రేనికోన సొసైటీకి అధ్యక్షులు గా పెసింగి రంగారావు వర్మ, డైరెక్టర్ లు గా మోకా అప్పాజీ, చేకూరి వెంకట కృష్ణం రాజు ల ప్రమాణ స్వీకార కార్యక్రమం కు శాసన సభ్యులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ వస్తున్నామని, రైతులకు మేలు చేసేందుకు అన్ని విధాలా కృషి చేస్తున్నామని,అన్నారు. నూతనంగా ఏర్పడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని సొసైటీలతో కలిసి నూతనంగా డీసీసీబీ బ్యాంకు ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు సొసైటీ అధ్యక్షులుగా నియమింపబడిన రంగారావు వర్మ మాట్లాడుతూ తనకు ఈ అవకాశం ఇచ్చిన శాసనసభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అందరితో కలిసి రైతులకు మేలు చేస్తూ సొసైటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. ప్రస్తుత సంఘం 12 కోట్ల మేర వ్యాపారం చేస్తుందని ఒక కోటి 50 లక్షలు డిపాజిట్లు ఉన్నాయని, 13 సంవత్సరాలుగా సంఘము ఏ గ్రేడ్ లో ఉన్నదని సొసైటీ సీఈఓ దంతులూరి రామ కృష్ణం రాజు తెలిపారు. నూతనంగా ఏర్పడిన అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రాతిపదికన జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఏర్పాటుకు కృషి చేస్తున్న శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు కు కోనసీమ జిల్లా సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ ప్రెసిడెంట్ యర్రంశెట్టి రామచంద్రరావు కృతజ్ఞతలు తెలియజేశారు. మాజీ జడ్పీటిసి నాగిడి నాగేశ్వరరావు అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, దాట్ల పృథ్వి, ఏఎంసీ చైర్మన్ ఓగూరి భాగ్యశ్రీ , నీటి సంఘం అధ్యక్షులు ఆకాశం శ్రీనివాస్, మండల టిడిపి అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజు , మండల జనసేన పార్టీ అధ్యక్షుడు మోకా బాల ప్రసాద్, ఇసుక పట్ల వెంకటేశ్వరరావు, మాదే యోగేశ్వరి, వనచర్ల నాగేశ్వరరావు, శీలం సూర్యనారాయణ, వాసంశెట్టి రాజేశ్వరరావు, విత్తనాల బుజ్జి, దాట్ల పవన్, పివిఎస్ఎన్ రాజు, డిసిసిబి మేనేజర్, మండలంలోని పిఏసిఎస్ సీఈఓ లు, రైతులు, టిడిపి జనసేన, బిజెపి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## హరిహర వీరమల్లు సినిమాను జయప్రదం చేయండి

జనసైనికులకు పిలుపునిచ్చిన ఎమ్మెల్సీ జయమంగళ





**కైకలూరు,జులై 22, మనం ప్రతినిధి :** జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ తాజాగా నటించిన చిత్రం హరిహర వీరమల్లు సినిమాను జనసైనికులు జయప్రదం చేయాలని రాష్ట్ర శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ కోరారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం మండలంలోని ఆటపాక ఎమ్మెల్సీ కార్యాలయం నందు జయమంగళ వెంకటరమణ మీడియా సమావేశం ఏర్పాటు చేసి హరిహర వీరమల్లు సినిమాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జయమంగళ మాట్లాడుతూ తమ అధినేత పవన్ కళ్యాణ్ ఎప్పుడు సినిమా తీసినా సమాజానికి తన సినిమా ద్వారా ఏదో ఒక మంచి మెసేజ్ ఇవ్వాలని సినిమా తీస్తారన్నారు.హరిహర వీరమల్లు సినిమా అనేది ఒక చరిత్ర అని అటువంటి సినిమా ప్రతి ఒక్కరు చూడాలని పిలుపునిచ్చారు. 23వ తేదీ రాత్రి బెనిఫిట్ షో వేస్తారని, 24వ తేదీ మార్నింగ్ షో ప్రారంభమవుతుందని తెలిపారు. అనంతరం ఓ పాత్రికేయుడు కూటమి పాలనలో ఎందుకు మౌనంగా,దూరంగా ఉంటున్నారని ప్రశ్నించగా తాను ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యక్రమాల్లో పాల్గొంటున్నానని ఎమ్మెల్సీ సమాధానం ఇచ్చారు. జనసేన పార్టీలోకి నిన్నకాక మొన్న వచ్చి విర్రవీగుతున్నారని అనిపించుకోకుండా కొంతకాలం చూశానని పార్టీ ఆదేశాల మేరకే పని చేస్తారని పేర్కొన్నారు. కైకలూరు నియోజకవర్గ అభివృద్ధి విషయం ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ చూసుకుంటున్నారని దానిలో తలదూర్చనన్నారు. ఎమ్మెల్సీ అంటే అసెంబ్లీ అని తాను ఈ ఒక్క నియోజకవర్గానికే ఎమ్మెల్సీ కాదని, రాష్ట్రానికని గుర్తు చేశారు. తనకు ఉమ్మడి కృష్ణా జిల్లాల్లో ప్రోటోకాల్ ఉందన్నారు. ఈ నాలుగేళ్లలో ఎటువంటి విభేదాలు లేకుండా కలిసికట్టుగా కూటమి ఆదేశాల మేరకు పనిచేస్తామన్నారు. అదేవిధంగా జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేసి, పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలాగా కాపాడుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బట్టు లీలా కనకదుర్గ,జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరిపురపు రాజబాబు,కలిదిండి మండల అధ్యక్షుడు బెల్లంకొండ బాబు, కైకలూరు అసెంబ్లీ ఐటి కోఆర్డినేటర్ కడిమి శివ బాబు, మైగాపుల రామాంజనేయులు, బొక్క వెంకటరావు, చెన్నం శెట్టి నందకిషోర్, సుధా శివ, బావిశెట్టి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాధపురం గ్రామంలో భీమా పరిహారం అందజేత.





చగ్రామస్థులకు మేలు చేకూర్చే కేంద్ర ప్రభుత్వ భీమా పథకాలు.

**పోడూరు జులై 22 మనం న్యూస్ :** పోడూరు మండలం జగన్నాధపురం గ్రామానికి చెందిన బొంతు తులసీరామ్ కుటుంబానికి నేడు ఇండియన్ బ్యాంక్ పోడూరు శాఖ ద్వారా భీమా పరిహారం అందించారు.మూడు సంవత్సరాల క్రితం,తులసీరామ్ సంవత్సరానికి కేవలం రూ. 20 చెల్లించి ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన పథకంలో చేరారు. దురదృష్టవశాత్తు,గత సంవత్సరం వినాయక చవితి సమయంలో ఉపాది నిమిత్తం హైదరాబాద్కి వెళ్ళి కరెంటు గురై పరమపదించారు.ఆయన మరణానంతరం,కుటుంబ సభ్యులు (నామినీ)కి ఈ బీమా క్లెయిమ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు.కాగా మంగళవారం బ్యాంకు అధికారులు నామినీకి రూ.2 లక్షల భీమా పరిహారాన్ని అందజేశారు.ఈ సందర్భంగా, పోడూరు మండల అధ్యక్షురాలు (ఎంపీపీ) సబ్బితి సుమంగళి సాగర్ చేతుల మీదుగా ఈ నమూనా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో భాగంగా బ్యాంకు మేనేజర్ బొంతు దుర్గారావు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ భీమా పథకాలు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన, సురక్ష భీమా యోజన పథకాలు ప్రజల జీవితాలకు ఆర్థిక భద్రతను అందిస్తాయని అన్నారు. సంవత్సరానికి కేవలం రూ .436, అలాగే రూ.20 చెల్లించడం ద్వారా ఈ భీమా పథకంలో చేరినా వారు, అకాల మరణం సంభవించినప్పుడు కుటుంబానికి ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయని, కాబట్టి ప్రతి ఒక్కరు ఈ పథకంలో చేరాలని కోరారు. ఇప్పటికే ఈ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారు అనేకమంది ఉన్నప్పటికీ,ఇంకా ప్రజలకు సరైన అవగాహన లేక ఈ పథకాలలో నమోదు కాలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో ఇండియన్ బ్యాంక్ పోడూరు శాఖ ద్వారా స్వయంగా నేనే వెళ్లి మండల వ్యాప్తంగా అనేక గ్రామాలలో ఈ సామాజిక భద్రత భీమా పథకాలపై అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమాల ద్వారా పెద్ద ఎత్తున ప్రజలు ఈ పథకాలలో చేరుతున్నారని అన్నారు. తదనంతరం ఎంపీపీ సుమంగళి మాట్లాడుతూ,ఈ పథకం గురించి మా మండలం లో ప్రతి ఒక్కరికీ తెలిసేలా చర్యలు తీసుకుంటామని.గ్రామసభలు,ఇతర సమావేశాలలో ఈ పథకం గురించి వివరిస్తామని అన్నారు. పథకాలు పట్ల అవగాహన కల్పిస్తున్న విధానానికి మెచ్చుకుని బ్యాంకు మేనేజర్ను ఎంపీపీ సుమంగళి ప్రత్యేకంగా అభినందించారు.ఇటువంటి పథకాలు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతగానో ఉపయోగపడతాయని, భవిష్యత్తులో కూడా ఇటువంటి పథకాల పట్ల ప్రజల్లో అవగాహన పెంచడానికి కృషి చేస్తామని జగన్నాధపురం ఇండియన్ బ్యాంక్ బ్యాంక్ కరస్పాండెంట్ దొంగ పాండురంగారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది మరియు ఖాతాదారులు, తదితరులు,పాల్గొన్నారు.

## లిక్కర్ స్కాము లో బిగ్ బాస్ అరెస్ట్ తప్పదు అంటున్న డా. దాసరి శ్యామ్

చంద్ర శేషు



**జంగారెడ్డిగూడెం రూరల్ జులై 22(మనం న్యూస్:** జంగారెడ్డిగూడెం కల్తీ మద్యం మరణాల ఆత్మకు శాంతి నేటి మిథున్ రెడ్డి అరెస్టుతో జంగారెడ్డిగూడెంలో నాడు వైయస్సార్ సిపి అధికారంలో ఉండగా 27 మంది ఆ ప్రభుత్వ అక్రమ కల్తీ మద్యం సారా తాగి మృతి చెందారు నేడు లిక్కర్ స్కాములో ఆ పార్టీ ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టుతో వారి ఆత్మకు శాంతి కలుగుతుంది అని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు అన్నారు జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురం గ్రామంలో మండల రైతు అధ్యక్షులు ఎలికే వర ప్రసాద్ ఇంటి వద్ద మండల అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు మాట్లాడారు ఈసందర్భంగా శేషు మాట్లాడుతూ నాడు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా ఆయనతోపాటు ఉన్న ఆయన అనుచరులు లిక్కర్ స్కాములో భాగమై ప్రజారోగ్యాన్ని గాలికొదిలేసి అక్రమ సంపాదన లక్ష్యంగా మద్యం పాలసీ తీసుకువచ్చారు అని శేషు అన్నారు మధు మేము ప్రతిపక్షంలో ఉండగా ఇదే విషయాన్ని పదే పదే చెప్పమని గుర్తు చేశారు డిజిటల్ ట్రాన్సక్షన్ లేకుండా కేవలం నగదు రూపంలో అమ్మకాలు జరిపారు ఇదంతా తాడేపల్లి ప్యాలెస్ కు చేరుతుందని చెప్పమని ఈరోజు అదే నిజం అయ్యింది అని అన్నారు ఇప్పటికే సిట్ రిపోర్టులో వాళ్ళ బిగ్ బాస్ పేరు ఆయన పాత్ర చాలా స్పష్టంగా తెలిపారు అని తదుపరి అరెస్టు వాళ్ళ బిగ్ బాస్ అరెస్ట్ ఖాయం అమీ అన్నారు ఇప్పటికే 12 మంది అరెస్టు 68 కోట్ల రూపాయలు జప్తు జరిగింది అని ప్రాథమికంగా 3500 కోట్ల అవినీతి జరిగిందని సిట్ రిపోర్టు తేల్చిచెప్పింది అని అన్నారుపూర్తి సాక్ష్యాధారాలతో తప్పు చేసిన ఆ పార్టీ ముఖ్య నేతలు అరెస్ట్ తథ్యం అని శేషు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి కుక్కల మాధవరావు మండల బీసీసెల్ అధ్యక్షుడు బూసా సత్యనారాయణ రెడ్డి మండల ఎస్సీసెల్ అధికార ప్రతినిధి తాళ్లూరి వెంకటేశ్వరరావు కార్యదర్శి తడికల దావీదు మాజీ సర్పంచ్ గంధం గోపాలకృష్ణ దంసెల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## కూలిపోయినగండినిపూడుస్తునారు ఇరిగేషన్



**యంత్రాంగం గొల్లప్రోలు జూలై22 మనం న్యూస్..** గొల్లప్రోలు పట్టణం పరిధి నక్కల కండి కలువ కొట్టు గండి పూడ్చేందుకు కూటమి ప్రభుత్వం16 లక్షల70000వేలు ప్రభుత్వనిధులనువిడుదల చేసిగడచి న తొలకరిసాగులోపిఠాపురంశాసనస భ్యుడు రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కాంట్రాక్టర్ ఇరిగేషన్ అధికారులుతూతూమం త్రంగా పూచిన గండి మళ్లీ తొలకరి సాగు వచ్చేసరికి గండి పూర్తిగా శిధిలావస్థకు చేరుకుని అండలు అండలుగా జారిపోతున్న నేపథ్యంలో మనం తెలుగు జాతీయ దినపత్రిక జూలై 21న వెలువడిన కథనంతో కాకినాడజిల్లాకలెక్టర్ ఆదేశాలమేరకు 24గంటలుగడవకమునుపేపిఠాపురం ఇరిగేషన్ యంత్రాంగం హుటాహుటి నక్కలకండికాలువగట్టుగండి పటిష్ట కు మంగళవారంఇరిగేషన్ అధికారు లు పనులు ప్రారంభించడంపైగొల్లప్రో లు.మండలంసీతానగరం లక్ష్మీపురం మల్లవరం గొల్లప్రోలు ఏవి నగరం భూముల హైకోర్టురైతులుకాకినాడ జిల్లాకలెక్టర్ పిఠాపురంశాసనసభ్య డు పవన్ కళ్యాణ్ కి ఇరిగేషన్ ఏ ఈ డిలకు కృతజ్ఞతలు తెలుపుతూ పనులు వేగవంతం చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈగండి పూడుస్తున్న కారణంగా రైతులు తొలకరి సాగు ధైర్యంగా వరి సాగు నిర్వహిస్తామనిగొల్లప్రోలుమండలంలో అన్నదాతలుఆనందం వ్యక్తపుచ్చారు.

## జంగారెడ్డిగూడెం లో వైసీపీ పార్టీ విస్తృత సమావేశం



**జంగారెడ్డిగూడెం రూరల్ జులై 22(మనం న్యూస్):** సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న చింతలపూడి నియోజకవర్గ ఇన్చార్జ్ విజయరాజు ఏలూరు పార్లమెంట్ ఇంచార్జి కారుమూరి సునీల్ కుమార్ పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ హర వీరమల్లు సినిమా ధరలు పెంచుకున్నారు కాని రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించారా అంటూ కారుమూరి సునీల్ అన్నారు రాష్ట్రంలో వైసీపీ జెండా వేసుకున్న ప్రతి ఒక్కరిని కూటమి ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తుంది అని ఈ సందర్భంగా తెలిపారు జగన్ ప్రవేశ పెట్టిన క్యూ ఆర్ కోడ్ ను ప్రతి ఇంటికి తీసుకువెళ్ళి కూటమి ప్రభుత్వం చేసిన మోసాలు వివరించండి కార్యకర్తలు పిలుపునిచ్చారు పవన కళ్యాణ్ డిప్యూటీ సీఎం గా ఉండడం ఈ రాష్ట్రానికి దౌర్భాగ్యం అన్నారు మళ్ళీ అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్క కార్యకర్త నేతలు సమష్టిగా కృషి చేయాలి అని తెలిపారుగతంలో వైసీపీ కార్యకర్తలకు అన్యాయం జరిగింది జగన్ 2.%శీ% లో లాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకున్నా అని తెలిపారు కార్యక్రమంలో పాల్గొన్న మచిలీపట్నం పార్లమెంట్ పరిశీలకులు జెట్టిగురునాథ రావు జంగారెడ్డిగూడెం మండల పట్టణం వైసిపి నేతలు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు

## ఎక్సలెన్స్ అవార్డు గ్రహీతకు అభినందనలు



రామ్ కుమార్

**జంగారెడ్డిగూడెం రూరల్ జులై 22(మనం న్యూస్):** నేషనల్ కరాటే అకాడమీ గ్రాండ్ మాస్టర్స్ ఈవెంట్స్ లో మన జంగారెడ్డిగూడెం స్పోర్ట్స్ కరాటి అకాడమీ డైరెక్టర్ అయినటువంటి పల్లి ఈశ్వర్ కి నేషనల్ కరాటే అకాడమీ ఎక్సలెన్స్ అవార్డు ఈనెల 20వ తారీఖున అందుకోవడం జరిగింది ఇది మన జంగారెడ్డిగూడెం ప్రజలకు ఎంతో గర్వకారణం మరియు ఈ అవార్డుని మన జంగారెడ్డిగూడెం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు జిల్లా అధికార ప్రతినిధి పెనుమర్తి రామ్ కుమార్ అభినందనలు తెలియపరిచారు.

మనం

బుధవారం 23 - 07 - 2025

# ప్రభుత్వ స్థలంలో అక్రమ కట్టడాలు

వ్యక్తి ఫిర్యాదుతో వెలుగు చూసిన వైనం.

గుమ్ములూరు కొత్తపేటలో ఆక్రమణల పర్వం కొనసాగుతున్నాయి.

పోడూరు తహసీల్దార్ సయ్యద్ పరిశీలనతో విచారణ.



**పోడూరు జులై 22 మనం న్యూస్ :** ప్రభుత్వ స్థలాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అధికారులది.అంతే బాధ్యత స్థానికులపై కూడా ఉంది.ఎవరిలోపమో కానీ ప్రభుత్వ స్థలంలో అక్రమంగా ఇల్లు నిర్మించుకోవడానికి ఓ వ్యక్తికి అవకాశం దొరికింది.సీనుబోయిన నాగేశ్వరావు,అనే వ్యక్తికి ఇల్లు లేదని గత వైసిపి ప్రభుత్వం హయాంలో రావిగొప్పులో ఇంటి స్థలం జగనన్నా కాలనిలో ఇచ్చారు.ఇల్లును నిర్మించుకోవాలని ప్రభుత్వం అధికారులు ఎంత ఒత్తిడి చేసినా అక్కడ ఇల్లు నిర్మించకపోగా ప్రభుత్వం సామాజిక అవసరాల కోసం గుమ్ములూరు కొత్తపేటలో ఉంచిన స్థలంలో ఏకంగా ఇల్లు కట్టేసుకున్నాడు.ఈ ఓదాంతం ఎక్కడో కాదు పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం గుమ్ములూరు కొత్తపేటలో చోటుచేసుకుంది. స్థానికులైన పొలుమూరి భూషణం, సంఘస్తులు కలిసి ఉన్నత అధికారికి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం పోడూరు తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ రెవెన్యూ అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు.గతంలో పేదలకు ప్రభుత్వం 118 మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వగా 87 సెంట్లు భూమిని సిపి ల్యాండ్ గా కేటాయించింది. ఆ స్థలం సామాజిక అవసరాలైన గుడి బడి ఆట స్థలం ఓవర్ హెడ్ ట్యాంకు తదితర అవసరాలకు కేటాయించింది. ఒక వ్యక్తికి అవకాశం ఇచ్చిందేమో రేట్ షెడ్యూల్ నిర్మించాడని దాన్ని తొలగించాలంటూ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తహసిల్దార్ ఆ స్థలాన్ని పరిశీలించి సదరు వ్యక్తి షెడ్డు నిర్మాణానికి ఏ విధమైన అనుమతులు ఉన్నాయా ఉంటే చూపించేలా నోటీసువ్వాలని, ఇతరులు ఎవరైనా ఆక్రమించి అక్రమ కట్టడాలు నిర్మించారా విచారణ చేపట్టి నివేదిక అందించాలని వీఆర్ఓకు ఆయన ఆదేశించారు. కాగా సిపి ల్యాండ్ లో అక్రమంగా ఇల్లు నిర్మించుకోవడం పట్ల స్థానిక కాలనీవాసులు తీవ్రమైన అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ, తక్షణమే అక్రమ కట్టడాలను తొలగించి కాలనీ అవసరాల నిమిత్తం ఆ స్థలాన్ని పంచాయతీ వారికి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ సయ్యద్ మౌలానా ఫజిల్ ని కోరారు.ఈ కార్యక్రమంలో స్నేహ యువజన సంఘం అధ్యక్షులు పొలమూరి భూషణం, గొల్లమందుల సత్యనారాయణ,ఏలూరు సువర్ణరత్నం,గొట్టుముక్కల చార్లెస్, గొట్టుముక్కల బాబ్జి, గొట్టుముక్కల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరిన ఫ్లెక్సీ వివాదం

దళితులే పావులు

నిన్నటి కొవ్వూరు ప్రెస్ మీట్ కు ఈ రోజు తాళ్లపూడి నుండి కౌంటర్.



**తాళ్లపూడి, జూలై 22 (మనం న్యూస్ ) :** కొవ్వూరు మండలం పసివేదల గ్రామం లో నెలకొన్న ఫ్లెక్సీ వివాదం పై ఎస్సి దళిత వర్గాలు కమిషన్ చైర్మన్ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యం లో తాళ్లపూడి మండలానికి చెందిన కొంత మంది ఎస్సి లు మంగళవారం తాళ్లపూడి లో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి హాజరైన టీడీపీ రీజనల్ ఎస్సి కోఆర్డినేటర్ ఆకుమర్తి చిన్నా మాదిగ ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లోని ఎస్ సి ల అభ్యున్నతి కోసం, వారి రక్షణ కొసం ఏర్పాటుచేయబడ్డ ఎస్సి కమిషన్ చైర్మన్ పదవి నుంచి జవహర్ ను తప్పించాలని కొవ్వూరు టీడీపీ నాయకులకు తొత్తులుగా పనిచేసే కొంత మంది దళితులు డిమాండ్ చేయటాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఇది దళితుల ఆత్మాభిమానానికి అగ్రకులాల అహంకారానికి మధ్య జరిగే పోరాటమని అన్నారు. ముఖ్యంగా ఈ సమస్య 23 వ తేదీ సాయంత్రానికి పరిష్కారం కాకుంటే 24 వ తేదీ జిల్లా ఎస్పీ కార్యలయం ముట్టడి ఆగదనిన్నారు. తాము రాజకీయం చేయటానికి రాలేదని, రాజ్యాంగబద్ధంగా నియమించబడిన ఎస్సి కమిషన్ చైర్మన్ పట్ల బడా నాయకుల చర్యలు ను ప్రశ్నిస్తున్నామని , తమ దళితులను కాపాడటానికి ఎస్సి కమిషన్ ఉంటే, ఆ కమిషన్ ను రక్షించుకోవాల్సిన భాధ్యత కూడా తమ పై ఉందని అన్నారు. ఇదే సమావేశం లో పాల్గొన్న రాష్ట్ర తెలుగు రైతు కార్య నిర్వహణ కార్యదర్శి పసలపూడి సుభాష్ చంద్ర బోస్, ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు షరోన్ జయరాజు లు మాట్లాడుతూ, 2014 నుండి అప్పటి ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన కె.ఎస్.జవహర్ ఎస్సి కమిషన్ చైర్మన్ గా నియమించ బడ్డా ఆయన పై జమీందారుల వేధింపులు తగ్గ లేదు అన్నారు. ఎస్సి నియోజకవర్గం లో ఎస్సిలకు మాట్లాడే హక్కు లేదా, మాజీ ఎమ్మెల్యే టివిఆర్ ను, మాజీ మంత్రి జవహర్ ను కూడా కొవ్వూరు టీడీపీ అగ్రకుల నాయకులు వేదిస్తూనే ఉన్నారని, పసివేదల ఫ్లెక్సీ వివాదం ఎస్సిలపై దాడి వంటిదేనని, తమకు హక్కు కల్పించిన అంబేద్కర్ ను అవమానించినట్లే భావిస్తున్నామని, జవహర్ ఫ్లెక్సీ ని చింపిన వారు, చింపించిన వారు క్షమాపణ అడగాలని, కేసులు ఎదుర్కోక తప్పదని తెలిపారు. తాళ్లపూడి మండలానికి చెందిన కొప్పాక నరసయ్య, మెరిపో వెంకట్రావు, కొప్పాక పోసియ్య తదితరులు మాట్లాడుతూ మాజీ మంత్రి జవహర్ నేడు రాష్ట్ర ఎస్సిల ప్రయోజనం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నియమించిన ఎస్సి కమిషన్ చైర్మన్ గా ఉన్నారని, కొవ్వూరు టీడీపీ అచ్చిబాబు జమిందార్ జవహర్ పై కక్ష సాగిస్తున్నారని, ఎన్నికలముందు కూడా జవహర్ పట్ల చులకనగానే మాట్లాడారని, జవహర్ పట్ల చులకనగా వ్యవహరించి, ఫ్లెక్సీ ల చించివేత్తకు కారణమైన అందరిపై కేసు పెట్టాల్సిందేనని, దళితుల మనోభావాలు దెబ్బ తీసే ఏ కార్యక్రమానైనా తాము వ్యతిరేకిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో గేల్లా మణి, నాగు, కోడమంచిలి వెంకట్రావు, మల్లిపూడి రాంబాబు, కొడమంచిలి సోమరాజు, సుబ్బారావు, నామా సురేంద్ర, పలు గ్రామల ఎస్సిలు పాల్గొన్నారు. దళితులనైక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు.

# అనర్హులకు రద్దు చేసి అర్హులకు ఇవ్వండి

అనర్హులను గుర్తించి గత ప్రభుత్వంలో ఇచ్చిన ఇంటి స్థలాలు రద్దు చేయండి





**జంగారెడ్డిగూడెం రూరల్ జులై 22(మనం న్యూస్) :**గత ప్రభుత్వంలో అనర్హులకు ఇంటి స్థలాలు ఇవ్వడంతో కొందరు పునాదుల వరకు కట్టుకుని మరికొందరు వారికి ఇచ్చిన స్థలాలను గాలికి వదిలేసారు. ఇంకేముంది ఆ కాలనీ మొత్తం అడవిల తయారవుతుంది. ఇదంతటికి కారణం ఇంటి స్థలాలు నివాసాలు ఉన్న వారందరికీ ఇవ్వడమే ప్రధాన కారణం. మరోపక్క వారికి ఇచ్చిన ఇంటి స్థలాలు అర్హులైన వారు ఇల్లు లేక గగ్గోలు పెడుతుంటే గత ప్రభుత్వంలో ఇచ్చిన సెంటు నర ఇంటి స్థలాలను అనర్హులైన వారు అమ్మేస్తున్నారు. లక్కవరంలో నీ ఎస్సీ బిసి కాలనీ లో గత ప్రభుత్వంలో జగనన్న పేరుట ఇచ్చిన ఇంటి స్థలాలు అనర్హులకు ఇవ్వడంతో ఐదు సంవత్సరాలు అయినా ఇంటి నిర్మాణాలు చేయకుండా గాలికి వదిలేశారు అర్హులైన వారిని గుర్తించకుండా వారికి నచ్చిన విధంగా అనర్హులైన వారికి ఇంటి ఇవ్వడంతో గత ఐదు సంవత్సరాలు నుంచి వాటిని వదిలేశారు. అర్హులైన వారు ఇల్లు కట్టుకున్నప్పటికీ అనర్హులైన వారు ఇల్లు కట్టుకోకపోవడంతో అక్కడ జరగవలసిన అభివృద్ధి కార్యక్రమాలు వెనుకబడి ఉన్నాయి.. ఇంటర్నల్ రోడ్లతో పాటు అభివృద్ధి జరగవలసిన కార్యక్రమాలు ముందుకు రావడం జరగడం లేదు. జిల్లా కలెక్టర్ గత ప్రభుత్వంలో అనర్హులైన వారికి ఇచ్చిన ఇంటి స్థలాలు వారిని గుర్తించి అర్హులైన వారికి వాటిని కేటాయించ చవలసిందిగా గ్రామస్తులు కోరుతున్నారు. ఎంతోమంది ఇంటి స్థలాల కోసం ఎదురుచూస్తున్నప్పటికీ ఇంటి స్థలాలు ఇచ్చినప్పటికీ అయితే ఇచ్చినవన్నీ ఇంటి స్థలాలు ఇల్లు ఉన్న అనర్హులకు ఇవ్వడంతో వారు గాలికి వదిలేయడంతో పలువురు గత ప్రభుత్వంపై అగ్రహారం వ్యక్తం చేస్తున్నారు.

# హామ్ రేడియో ప్రాముఖ్యతపై అవగాహన




**జంగారెడ్డిగూడెం టౌన్ జూలై 22 (మనం న్యూస్) :** జంగారెడ్డిగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రకృతి విపత్తుల సమయంలో సమాచార పునరుద్ధరణలో హామ్ రేడియో పాత్రపై విద్యార్థులకు అవగాహన కల్పించారు కమ్యూనికేషన్ వ్యవస్థలు అభివృద్ధి చెందక ముందు సమాచార ప్రసారంలో హామ్ రేడియో కీలక పాత్ర పోషించిందని కళాశాల వైస్ ప్రిన్సిపల్ తెలిపారు పూర్వకాలంలో టెలికమ్యూనికేషన్ సౌకర్యాలు లేకపోవడం వల్ల ఎన్నో నష్టాలు సంభవించాయని ఈ సందర్భంగా తెలియజేశారు

# శ్రీ విజేత లో వరల్డ్ బ్రెయిన్ డే



**తాళ్లపూడి, జూలై 22 (మనం న్యూస్ ) :** వరల్డ్ బ్రెయిన్ డే సందర్భంగా శ్రీ విజేత హై స్కూల్ నందు ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రధానోపాధ్యాయులు డా జె వి ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో బయాలజీ టీచర్ ఎం కరుణ విద్యార్థులకు బ్రెయిన్ మోడల్ చూపుతూ బ్రెయిన్ పనితీరును వివరించారు. మానసిక ఒత్తిడి తగ్గించుకునేందుకు ధ్యానం, యోగా చేయాలని సూచించారు. నాడీ కణాలు చురుగ్గా పనిచేసేందుకు పజిల్స్, పుస్తకాలు చదవడం మంచిది అని తెలిపారు. ఉపాధ్యాయులు కరిష్మా, గంగారత్నం, నిస్సి, సలోమి, మేరీ కిరణ్మయి, సాయి లత, వెంకట్, విజయ్ రాజు, ఆలీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పాలకొల్లు ను సుందరవణంగా తీర్చిదిద్దేలా కృషి

మంత్రి రామానాయుడు



. **పాలకొల్లు, జూలై 22,మనం ప్రతి నిధి :** పాలకొల్లు పట్టణంలో పలు అభివృద్ధి పనులను త్వరితగతిగా పూర్తి చేసి సుందరవణంగా తీర్చిదిద్దేలా కృషి చేస్తున్నట్లు మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఆయన మంగళవారం సాయంత్రం పట్నంలో బొండాడ వెంకటరాజు గుప్తా ఎన్టీఆర్ కళాక్షేత్రం, నారా చంద్రబాబు నాయుడు ఉద్యానవనం, హిందూ కైలాస వనం లలో జరుగుతున్న పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఆయా పనులకు సంబంధించి పలు సూచనలు చేశారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ ఐదేళ్లలో నిర్లక్ష్యానికి గురైన అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు వారం వారం పర్యవేక్షిస్తున్నానని తెలిపారు. ప్రధానంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్, గౌడ శెట్టిబలిజ కళ్యాణమండపం, టిడ్కో గృహాలు, ఎన్టీఆర్ కళాక్షేత్రం, రామగుండం పార్కు, అబ్దుల్ కలాం పార్కు, హిందూ కైలాస వనం తదితర పనులను పూర్తి చేసి ప్రజలకు అంకితం ఇవ్వనున్నట్లు మంత్రి రామానాయుడు తెలిపారు. ఆయనతోపాటు మున్సిపల్ కమిషనర్ విజయ సారథి, మున్సిపల్ ఇంజనీర్ రాజకుమార్, ఏఈ కృష్ణమూర్తి, నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, బోనం నాని, మామిడి శెట్టి పెద్దిరాజు, పొట్నూరి శ్రీనివాసరావు, వట్టం గణేష్, బిరుదుకోట శేఖర్, బేరం శ్రీరామచంద్రమూర్తి, గాది సుబ్బారావు, నాళం బాబి తదితరులు పాల్గొన్నారు.

# భాగ్యశ్రీ ని సత్కరించిన జనసేన నాయకులు



**కాట్రేనికోన జూలై 22 మనం న్యూస్:** ముమ్మిడివరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఓగూరి భాగ్యశ్రీ తనకు పదవి రావటానికి కృషి చేసిన నియోజకవర్గ కూటమి నాయకులను స్వయంగా కలిసి అభినందలను చెబుతున్నారు,కాట్రేనికోన మండలం చెయ్యేరు గ్రామానికి వెళ్ళిన భాగ్యశ్రీ కి. ఆక్వా రైతు సంఘం సలహాదారుడు, జనసేన నాయకులు త్సవటపల్లి నాగ భూషణం నాయకత్వంలో ఘన స్వాగతం పలికారు,భాగ్యశ్రీ కి పట్టుచీర బుద్ధుని ప్రతిమ ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు,ఈ కార్యక్రమంలో సర్పంచ్ రంభాల రమేష్,చెయ్యేరు ఉప సర్పంచ్ త్సవటపల్లి నారాయణస్వామి నాయకులు నూకల దుర్గా బాబు కాయల బలరాం,త్సవటపల్లి మణి కుమార్,త్సవటపల్లి పార్ధ సారధి, బళ్ల కుమార్,గిడ్డి రత్నశ్రీ, రంభాల చౌదరి బాబు,బీమాల సూరిబాబు,గాలిదేవర బుల్లి నంద్యాల సురేంద్ర పోలిశెట్టి రాజు,అడపా సాయి,గాలిదేవర గణేష్, రాము తదితరులు పాల్గొన్నారు

# కందికుప్ప సొసైటీ అధ్యక్షుని ప్రమాణ స్వీకారం లో పాల్గొన్న బిజెపి నాయకులు



**కాట్రేనికోన జూలై 22 మనం న్యూస్:** మండల పరిధిలో ని కందికుప్ప సొసైటీ అధ్యక్షునిగా నూకల మూర్తి ప్రమాణ స్వీకారం చేసినారు ఈ కార్యక్రమం స్థానిక ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు తెలుగుదేశం నాయకులు మరియు జనసేన ఇటీవల కొత్తగా నియమించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఓగూరి భాగ్యశ్రీ గోదాసి పుండరీష్ నూకల దుర్గ బాబు భారతీయ జనతా పార్టీ జిల్లా ట్రెజరర్ గ్రంధి నానాజీ, అసెంబ్లీ కన్వీనర్ గొలకోటి వెంకటరెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు మట్ట సూరిబాబు తదితరులు హాజరై నూతన పాలక వర్గాన్ని అభినందించారు. ప్రభుత్వం నుంచి రైతులకు వచ్చే సహాయ సహకారాలు అందించాలని కోరారు

# సొసైటీలను అభివృద్ధి పదంలో నడిపించాలి ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు



**కాట్రేనికోన జులై 22 మనం న్యూస్ :** కొత్తగా ఎన్నికైన త్రీ సభ్య కమిటీలు వ్యవసాయ పరపతి సంఘాలను అభివృద్ధి పథంలో నడిపించి రైతులకు సేవలందించాలని ప్రభుత్వ విప్ స్థానిక శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు కోరారు. మంగళవారం కాట్రేనికోన సొసైటీకి అధ్యక్షులు గా పెసింగి రంగారావు వర్మ, డైరెక్టర్ లు గా మోకా అప్పాజీ, చేకూరి వెంకట కృష్ణం రాజు ల ప్రమాణ స్వీకార కార్యక్రమం కు శాసన సభ్యులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ వస్తున్నామని, రైతులకు మేలు చేసేందుకు అన్ని విధాలా కృషి చేస్తున్నామని,అన్నారు. నూతనంగా ఏర్పడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని సొసైటీలతో కలిసి నూతనంగా డీసీసీబీ బ్యాంకు ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు సొసైటీ అధ్యక్షులుగా నియమింపబడిన రంగారావు వర్మ మాట్లాడుతూ తనకు ఈ అవకాశం ఇచ్చిన శాసనసభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అందరితో కలిసి రైతులకు మేలు చేస్తూ సొసైటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. ప్రస్తుత సంఘం 12 కోట్ల మేర వ్యాపారం చేస్తుందని ఒక కోటి 50 లక్షలు డిపాజిట్లు ఉన్నాయని, 13 సంవత్సరాలుగా సంఘము ఏ గ్రేడ్ లో ఉన్నదని సొసైటీ సీఈఓ దంతులూరి రామ కృష్ణం రాజు తెలిపారు. నూతనంగా ఏర్పడిన అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రాతిపదికన జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఏర్పాటుకు కృషి చేస్తున్న శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు కు కోనసీమ జిల్లా సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ ప్రెసిడెంట్ యర్రంశెట్టి రామచంద్రరావు కృతజ్ఞతలు తెలియజేశారు. మాజీ జడ్పిటిసి నాగిడి నాగేశ్వరరావు అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, దాట్ల పృథ్వి, ఏఎంసీ చైర్మన్ ఓగూరి భాగ్యశ్రీ , నీటి సంఘం అధ్యక్షులు ఆకాశం శ్రీనివాస్, మండల టిడిపి అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజు , మండల జనసేన పార్టీ అధ్యక్షుడు మోకా బాల ప్రసాద్, ఇసుక పట్ల వెంకటేశ్వరరావు, మాదే యోగేశ్వరి, వనచర్ల నాగేశ్వరరావు, శీలం సూర్యనారాయణ, వాసంశెట్టి రాజేశ్వరరావు, విత్తనాల బుజ్జి, దాట్ల పవన్, పిఎస్ఎన్ రాజు, డిసిసిబి మేనేజర్, మండలంలోని పిఎసిఎస్ సీఈఓ లు, రైతులు, టిడిపి జనసేన, బిజెపి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# డొక్కా సీతమ్మ క్యాంటీన్ లో అన్నదానం

తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యం లో ప్రతీ మంగళవారం నిర్వహణ



**జగ్గంపేట జులై 22:మనం న్యూస్:** జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట పట్టణం స్థానిక పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో జగ్గంపేట జనసేన ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తున్నారు.ఈ రోజు అన్నదానం కార్యక్రమం ని జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ మా నాయకుడు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో డొక్కా సీతమ్మ క్యాంటీన్ గత సార్వత్రిక ఎన్నికల అనంతరం నుంచి జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ గారు సొంత ఖర్చులతో నిర్వహిస్తున్నారని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఈరోజు డొక్కా సీతమ్మ క్యాంటీన్ భోజనాలు హాజరైన జనసేన కార్యకర్తలు మాదార వీరబాబు, కురుమళ్ళ నాగేశ్వరరావు , ముత్యాల వెంకటరాజు , సత్తి సోమరాజు , అంకం ఓం కృష్ణ, అడబాల వీరబాబు డ్రిల్ మాస్టర్ శ్రీమన్నారాయణ, శివరామకృష్ణ ఇతరులు పాల్గొన్నారు.